# ፨ " సుందరకాండ పఠనం " – శ్రీ అన్నమాచార్య సంకీర్తన – 08.05.2021 ፨

**01.** పల్లవి :

హరి నీ మయమే అంతాను ।
అరసి నీకు శరణనియెద నేను ॥ ॥ హరి ॥

**02.** చరణం :

యెదుట నెవ్వరిక ఏమాటాడిన ।
అది నీ ఘన నామాంకితమే ।
అదివో సకల శబ్దాఖ్యుడవని నిన్ను ।
పొదలి చదువులు పొగడీగాన ॥ ॥ హరి ॥

**03.** చరణం :

యెవ్వరి బొడగని యెక్కడనుండిన ।
నివ్వటిల్ల నది నీ రూపే ।
నెవ్వదీర నిదె నిను విశ్వరూపు ।
డెవ్వల నని శ్రుతులెంచీ గాన ॥ ॥ హరి ॥

**04.** చరణం :

భావన యిది నీ బ్రహ్మాత్మకమే ।
శ్రీ వేంకటేశ నాచింత యిదే ।
ఆవల నిను సర్వాంతర్యామెని ।
దేవ శాస్త్రములు తెలిపీ గాన ॥ ॥ హరి ॥

\- \- \-